

నిడదవోలు జెడ్పీ హైస్కూల్లో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ, విద్యార్థినులు



తాళ్లపూడి ఎంపీడీవో కార్యాలయం వద్ద ..



దేవరపల్లిలోని క్యాంపు ఆఫీసు వద్ద జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



సమిశ్రగూడెంలో జాతీయ నాయకుల చిత్ర పటాలకు నివాళులు



చాగల్లు మండల పరిషత్ కార్యాలయం వద్ద..

# వీరుల త్యాగాల సాక్షిగా..



దేవరపల్లిలో విద్యార్థుల మానవహారం



ఉండ్రాజవరంలో మొక్క నాటుతున్న ఎంపీపీ యల్లారేశ్వరి

- ముువ్వన్నెల పతాకం రెపరెపలు
- కొవ్వూరు డివిజన్ వ్యాప్తంగా స్వాతంత్య్ర వేడుకలు
- ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో కోలాహలం

**దేవరపల్లి:** దేశభక్తులు, అమర వీరుల త్యాగాల సాక్షిగా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. 'దేశం మనది.. తేజం మనది.. ఎగురుతున్న జెండా మనది' వంటి దేశ భక్తి గీతాలు ప్రతి పల్లె, పట్టణంలో మార్మోగాయి. 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను మంగళవారం గోపాలపురం, నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. దేవరపల్లిలోని క్యాంపు ఆఫీసు వద్ద గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేవరపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ కడిమి వీర కుమారి, మండల పరిషత్ ఆఫీసు, జెడ్పీ హైస్కూల్, పలు పాఠశాలలు, తాపీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఎంపీపీ కేవీకే దుర్గారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.రామకృష్ణ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై కె.శ్రీహరి రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపురం:** మండల పరిషత్ ఆఫీసు వద్ద ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ముువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. సంజీవపురం జెడ్పీ హైస్కూల్లో అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు పతాకాన్ని ఆవిష్కరించారు.రాజంపాలెం జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన స్వాతంత్య్ర దినోత్సవ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల ఉద్యోగులకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, తహసీల్దార్ బి.రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

**నల్లజర్ల:** మండల పరిషత్ ఆఫీసు వద్ద ఎంపీపీ బంక జయలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. ఎంపీటీసీ యడ్లపల్లి మార్త, ఎంపీడీఓ రాజశేఖరం, ఎంఈఓలు వై.సత్యనారాయణ, భగవతి, పాల్గొన్నారు. తహసీల్దారు ఆఫీసు వద్ద తహసీల్దారు కిశోర్‌కుమార్ పతాకావిష్కరణ చేశారు. యర్రా రాధాకృష్ణ మహాత్మాగాంధీ వేషధారణ పలువురిని ఆకర్షించింది. నల్లజర్ల పంచాయతీ ఆఫీసు వద్ద సర్పంచ్ పల్లి లక్ష్మి, విద్యుత్తు శాఖ కార్యాలయం వద్ద ఏడీఏ రాజబాబు పతాకావిష్కరణ చేశారు. ఆనంద నిలయం విద్యార్థులకు బుక్స్, పెన్నులు, మిఠాయిలు పంచారు.

**నిడదవోలు:** స్థానిక శాంతినగర్‌లోని తన క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మునిసిపల్ ఆఫీసు వద్ద చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన, గాంధీ బొమ్మ సెంటర్లోను, జెడ్పీ బాలికల హైస్కూల్లోను నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. హైస్కూల్లో బాలికలు వేసిన అమరవీరుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. మండల స్థాయిలో టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురికి ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. కమిషనర్ కేవీ పద్మావతి, వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దార్ గంగరాజు, పోలీసు స్టేషన్ వద్ద సీఐ కె.వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ ఆఫీసులో ఈఈ ఎం.దక్షిణామూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఉర్దూ పాఠశాలలో వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

**నిడదవోలు రూరల్:** సమిశ్రగూడెంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద వైస్ ఎంపీపీ కానుబోయిన ప్రభావతి జాతీయ జెండా ఎగురవేశారు. జాతీయ నాయకుల చిత్ర పటాలకు జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, వైస్ ఎంపీపీ రత్నకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు అంగర ఝూన్సీరాణి, ఎంపీడీఓ పి.శామ్యూల్, ఏఓ రత్నరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని గ్రామ సచివాలయాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు ముువ్వన్నెల పతాకాన్ని ఎగుర వేశారు. సమిశ్రగూడెం పోలీస్ స్టేషన్ వద్ద సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై షేక్ సుభానీ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర సమర యోధుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఉండ్రాజవరం:** మండల పరిషత్ ఆఫీసు వద్ద ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి జాతీయ జెండా ఎగురవేసి, మొక్కలు నాటారు. ఎంపీడీవో గాదిరాజు రామకృష్ణంరాజు, ఏవో శ్రీనివాసు, అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ ఆఫీసు వద్ద తహసీల్దార్ జి.కనకరాజు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై కె.రామారావు, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ రాజనాల ప్రసాద్, స్థానిక గ్రంథాలయం వద్ద వైస్ ఎంపీపీ ఎన్.సరోజ, సర్పంచ్ మెండే వెంకట్రావు జెండా ఎగుర వేశారు. ఆకెళ్ల శ్రీనివాసు, గ్రంథ పాలకుడు గుత్తికొండ కృష్ణారావు పాల్గొన్నారు. వేలివెన్ను, ఉండ్రాజవరం హైస్కూళ్లలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య, బూరుగుపల్లి చిన కృష్ణమూర్తి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

**పెరవలి:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ రాజరాజేశ్వరి కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పెరవలి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎం. సూర్య భగవాన్, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ విజయకుమార్ జాతీయ జెండాలను ఎగురవేశారు. మండలంలోని అన్ని పాఠశాలలు, గ్రామ సచివాలయాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు ముువ్వన్నెల పతాకాలను ఎగురవేశారు. అలాగే ఖండవల్లి గ్రామంలోని రవళి స్పిన్నింగ్ మిల్లులో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**తాళ్లపూడి:** స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టి.రాధిక , పోలీస్ స్టేషన్‌లోఎస్సై కె. వెంకట రమ , విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద ఏఈ వెంకటరావు పతాకావిష్కరణ చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల వద్ద సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు పతాకావిష్కరణ చేశారు. సర్పంచులు నక్కా అనురాధ, నామా శ్రీనివాస్, కొమ్మిరెడ్డి పరశురామారావు, వల్లభశెట్టి గంగాభవాని, ఎలిపే సుధారాణి, గండి రాంబాబు, కాకర్ల సుధారాణి, ఎల్లిన శివ, తిరిగిపల్లి వెంకటరావు, యాళ్ల స్వప్న పాల్గొన్నారు.



నల్లజర్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద..



పెరవలి పోలీస్ స్టేషన్ వద్ద..

**చాగల్లు:** స్థానిక తహసీల్దార్, మండల పరిషత్ పంచాయతీ కార్యాలయాలు, గ్రంథాలయం, జెడ్పీ హైస్కూల్‌లో, చాగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చాగల్లు కార్యక్రమంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ సభ్యురాలు గారపాటి విజయదుర్గ, వైస్ ఎంపీపీ జుజ్జవరపు రామచంద్రరావు, ఆత్మ చైర్మన్ గంధ్రోతు సురేంద్ర కుమార్, సర్పంచ్ ఉన్నమట్ల మనశాంతి, ఉప సర్పంచ్ ముళ్లపూడి భాస్కరరావు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ గౌరవాధ్యక్ష, అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఊనగట్ల సొసైటీ వద్ద అధ్యక్షుడు అత్కూరి దొరయ్య, మార్కొండపాడు, కలవలపల్లి, చిక్కాల సొసైటీల ఆయా సొసైటీల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు.

## కొవ్వూరు పట్టణం, మండలంలో..

**కొవ్వూరు:** పట్టణంలోని హోం మంత్రి తానేటి వనతి క్యాంపు ఆఫీసు వద్ద మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. మునిసిపల్ ఆఫీసు వద్ద చైర్ పర్సన్ బావన రత్నకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి, ఉత్తమ సేవలందించిన సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కమిషనర్ బి.శ్రీకాంత్, వైస్ చైర్‌పర్సన్లు మన్నె పద్మ, గంధ్రోతు అంజనీదేవి, కోడూరి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కాకర్ల సత్య నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఎంపీడీవో కె.సుశీల, సిబ్బంది పాల్గొన్నారు. డీసీసీబీ కొవ్వూరు శాఖ వద్ద డీసీసీబీ డైరెక్టర్ బండి లక్ష్మీనారాయణమ్మ జెండాను ఆవిష్కరించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, బ్రిడ్జిపేటలోని జనసేన ఆఫీసులో ఆ పార్టీ ఇన్‌చార్జ్ టీవీ రామారావు, రైల్వే స్టేషన్ వద్ద గల బీజేపీ ఆఫీసులో ఆ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాజులు పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపల్ జొన్నకూటి సునీత పతాకావిష్కరణ చేశారు.



కొవ్వూరులోని మంత్రి క్యాంప్ ఆఫీసు వద్ద గాంధీ చిత్ర పటానికి వైఎస్సార్ సీపీ నాయకుల నివాళి

## క్లుప్తంగా

### హృదయాలయ భవనానికి విరాళం



నిర్వాహకురాలు విశాలక్షికి చెక్కు అందిస్తున్న లయన్ రంగా వెంకటేశ్వర్లు

**నిడదవోలు:** పట్టణంలోని ఉచిత మానసిక విద్యాంగుల ప్రత్యేక పాఠశాల (హృదయాలయం) నూతన భవన నిర్మాణానికి లయన్స్ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో లయన్ రంగా వెంకటేశ్వరరావు మంగళవారం రూ.25 వేల చెక్కు నిర్వాహకురాలు విశాలాక్ష్మికి అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎస్‌వీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

### ఐక్య పోరాటాలతోనే విజయాలు

**నల్లజర్ల:** ఐక్య పోరాటాలతోనే విజయాలు సాధించవచ్చని రాష్ట్ర కార్పెంటర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెదపూడి నరసింహమూర్తి అన్నారు. నల్లజర్ల మండల విశ్వబ్రాహ్మణ, కార్పెంటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం అచ్చన్నపాలెం కాకర్ల కల్యాణ మండపంలో జరిగింది. కార్యక్రమానికి పెదపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇతర కులాల మాదిరిగానే మనకు ప్రభుత్వం రాయితీలు వర్తింపజేయాలని ఆయన కోరారు.మరో ముఖ్యఅతిథి లక్కోజు సుజాత మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. తూర్పుగోదావరి జిల్లావిశ్వబ్రాహ్మణ సంఘ సీనియర్ నాయకులు నక్కా చిట్టిబాబు మాట్లాడుతూ కార్మికులంతా ఏక తాటిపై ఉండి తమ హక్కులు సాధించాలన్నారు. జిల్లా కార్పెంటర్స్ సంఘాధ్యక్షుడు దేవగుప్త శ్రీనివాస్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ ఉపాధ్యక్షుడు అనుపోజు వెంకటరమణ, తహసీల్దారు వి.కిశోర్‌కుమార్, ఎస్ఐ నరసింహమూర్తి పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ, కార్పెంటర్స్ నూతన కార్యవర్గంతో దొంతోజు కృష్ణ స్వామి ప్రమాణ స్వీకారం చేయించారు.

### ఇక శ్రీవారి సేవా టికెట్లన్నీ ఆన్‌లైన్‌లోనే..

**ద్వారకాతిరుమల:** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన ద్వారకాతిరుమల వేంకటేశ్వర స్వామివారి సేవా టికెట్లన్నీ సెప్టెంబర్ 1 నుంచి ఆన్‌లైన్ ద్వారా మాత్రమే విక్రయించనున్నారు. ప్రస్తుతం స్వామివారి నిత్యార్జిత కల్యాణం, ఆర్జిత బ్రహ్మోత్సవం, అష్టోత్తరం, సుప్రభాత సేవా టికెట్లను కొన్నింటిని మాత్రమే ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నారు. మిగిలిన వాటిని ఆలయ ఆవరణలోని టికెట్ కౌంటర్ల ద్వారా భక్తులకు అందజేస్తున్నారు.

## సమస్యలు పరిష్కరిస్తాం.. తప్పించుకోం

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- ముక్కామలలో గడప గడపకూ..

**పెరవలి:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మధ్యవర్తుల ప్రమేయం, అవినీతికి ఆస్కారం లేకుండా అర్హతను బట్టి సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే చేరుతున్నాయని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని ముక్కామలలో మంగళవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగేళ్ల పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ముక్కామల పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడమే గాకుండా సుమారు రూ.22 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. విద్య, వైద్యం, మహిళ, రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. సమస్యలను పరిష్కరించడమే తప్ప, వాటిని చూసి తప్పించుకుపోయే తత్వం తమది కాదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో 95 శాతానికి పైగా పూర్తి చేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదని ఆయన అన్నారు. అందుకే ధైర్యంగా మీ ముందుకు వచ్చామన్నారు. తమకు కమ్యూనిటీ హాలు, డ్రైన్, రెండు రోడ్లు నిర్మించాలని ఈ సందర్భంగా ఉమ్మిడివారిపాలెం వాసులు ఎమ్మెల్యేను కోరారు. సంబంధిత అధికారులను వెంటనే అంచనాలు తయారు చేసి అందించాలని శ్రీనివాస్‌నాయుడు ఆదేశించారు. వాటికి అవసరమైన నిధులు కేటాయిస్తామని అక్కడికక్కడే ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, సర్పంచ్ కేతా త్రిమూర్తులు, ఎంపీటీసీ సభ్యులు గండేపల్లి రామకృష్ణ , వేంద్ర శ్రీనువాస్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అరిగెల శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు రేలంగి ఏసు, పూల నాగేశ్వరరావు, ఎంపీడీఓ దామోదరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

## హెచ్‌ఎంకు వ్యతిరేకంగా రిలే దీక్షలు

**దేవరపల్లి:** విద్యార్థుల తల్లిదండ్రులతో ఎన్నికైన పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులను తొలగించిన దుద్దుకూరు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం యల్లపు పైడియ్యపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాలమహానభ జాతీయ అధ్యక్షుడు బొంతా శ్యామ్ రవిప్రకాష్ డిమాండ్ చేశారు. హెచ్‌ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆ జెడ్పీ హైస్కూల్ వద్ద పేరెంట్స్ కమిటీ సభ్యులు కొవడవటి బుజ్జిబాబు, వేము పోసియ్య మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నిబంధనల ప్రకారం ఎన్నికైన తమను హెచ్‌ఎం పైడియ్య అన్యాయంగా తొలగించారని బుజ్జిబాబు నారోపించారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. శ్యామ్ రవి ప్రకాష్ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. బీసీ నాయకుడు మారిశెట్టి బాబూగౌడ్, పంది పేర్రాజు, దళిత నాయకులు నూతలపాటి నాని, రాపాక రాంబాబు, మల్లిపూడి దుర్గా ప్రసాద్, బొంతా బాపిరాజు, నేకూరి రమేష్, కొల్లి సూర్యచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



దుద్దుకూరు జెడ్పీ హైస్కూల్ వద్ద రిలే దీక్ష చేస్తున్న దళిత నాయకులు

## వెలమ సామాజిక వర్గాన్ని మోసగిస్తున్నాయి

**కొవ్వూరు:** రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వెలమ సామాజిక వర్గాన్ని రాజకీయ పార్టీలు మోసగిస్తున్నాయని రాష్ట్ర వెలమాంధ్ర ఫౌండేషన్ చైర్మన్ ఎంవీ రమణమూర్తి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు స్వగృహంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా వెలమ సామాజిక వర్గానికి న్యాయం చేయడం లేదన్నారు. వెలమలను ఓటు బ్యాంకుగా గుర్తిస్తున్నారే తప్ప ఏ పార్టీ కూడా తమ కులాభివృద్ధికి కృషి చేయడం లేదని విమర్శించారు. రానున్న రోజుల్లో వెలమలంతా ఐక్యతతో ఉండాలని కోరారు.ఈ సందర్భంగా వెలమ సంఘం నాయకులు రమణమూర్తిని ఘనంగా సత్కరించారు. వెలమ సంఘం నాయకులు బత్తి నాగరాజు, బర్ల శ్రీనివాస్, రాజాన అప్పారావు, దగ్గు శ్రీనివాస్, నూకవరపు రవి, బొబ్బిలి పేర్రాజు, పోతల చిన్నారావు, జాగారపు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కుర్చీల బహూకరణ

**పెరవలి:** మండలంలోని అజ్జరం పంచాయతీ, ఎస్సీ ఏరియాలోని నంబర్-2 పాఠశాలకు ఆ పంచాయతీ సర్పంచ్ తన సొంత నిధులతో కుర్చీలు సమకూర్చారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాలలో మంగళవారం సర్పంచ్ గార్లపాటి నాగ సుధ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె రూ.12 వేల విలువైన 30 ప్లాస్టిక్ కుర్చీలను పాఠశాలకు బహూకరించారు. కార్యక్రమంలో గార్లపాటి భూషణం, వైఎస్సార్ సీపీ నాయకులు భాస్కరరెడ్డి, వాసు, సురేష్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పాఠశాలకు కుర్చీలు అందించిన సర్పంచ్ గార్లపాటి సుధ

## పోలీసుల సేవలు ప్రశంసనీయం

**నిడదవోలు రూరల్:** విధి నిర్వహణలో పోలీసుల పనితీరు ప్రశంసనీయమని నిడదవోలు సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. సమిశ్రగూడెంలో పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుళ్లు జి.రామారావు, బి.ఏడుకొండలు, సోమరాజులు పోలీస్ ఉద్యోగులుగా బాధ్యత చేపట్టి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వారిని పోలీస్ సిబ్బంది మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారికి న్యాయం జరిగేలా సిబ్బంది పని చేయాలని సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై షేక్ సుభానీ, ఏఎస్సైలు పరమహంస, ఆంజనేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



సమిశ్రగూడెం స్టేషన్‌లో సిబ్బందిని అభినందిస్తున్న సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సుభానీ

## ఉత్తమ సేవకులకు ప్రశంసాపత్రాలు

**కొవ్వూరు:** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాలు అందుకున్నారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన ఈ దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా కొవ్వూరు డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ, పట్టణ సీఐ వి.జగదీశ్వరరావు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. కొవ్వూరు రూరల్ సీఐ వైవీ రమణ ప్రత్యేక సేవా పతకాన్ని పొందారు.



రాజమహేంద్రవరంలో మంత్రి వేణు చేతుల మీదుగా పురస్కారాలు అందుకొంటున్న కొవ్వూరు డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ, పట్టణ, రూరల్ సీఐలు జగదీశ్వరరావు, రమణ, వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎం శ్యామ్‌సుందర్, వీఆర్వో సూరిబాబు, తాళ్లపూడి డిప్యూటీ తహసీల్దార్ అహ్మద్

**తాళ్లపూడి:** తహసీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ అహ్మద్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. రాజమహేంద్రవరంలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయన వేణుగోపాలకృష్ణ, కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా అహ్మద్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండలంలో చేస్తున్న ఉత్తమ సేవలకు గాను మానవత సంస్థ మండల గౌరవాధ్యక్షుడు సింహాద్రి జనార్దనరావుకు కూడా ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు.

**నిడదవోలు రూరల్:** వైఎస్సార్ క్రాంతిపథం నిడదవోలు ఏపీఎం ఇ.శ్యామ్‌సుందర్, ద్వాక్రా సీసీ కె.చిన శ్రీనులకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. రాజమహేంద్రవరంలో మంత్రి చెల్లుబోయిన వేణు, కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా వారు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

**నల్లజర్ల:** మండలంలోని దూబచర్ల వీఆర్వో పి.సూరిబాబు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వేణుగోపాల కృష్ణ, కలెక్టరు మాధవీలత చేతుల మీదుగా మంగళవారం ఉత్తమ వీఆర్వోగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

**గోపాలపురం:** స్థానిక మండల పరిషత్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి. రాజమనోహర్‌కు జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. ఏలూరులో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నట్టు ఎంపీడీఓ ఆర్. శ్రీదేవి తెలిపారు.

**కొవ్వూరు:** డివిజన్ స్థాయిలో ఉత్తమ సేవలందించిన రెవెన్యూ సిబ్బందికి మంగళవారం ఆర్డీవో ఎస్.మల్లిబాబు ప్రశంసాపత్రాలు అందజేశారు.



జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ నుంచి అవార్డు అందుకుంటున్న రాజమనోహర్